7వ పాఠం

మే 8-14

# సీనాయి యొక్క నిబంధన

## సబ్బాతు మధ్యాహ్నము

మే 8

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ద్వితియో 1:29-31; హోషేయ 11:1; ప్రకటన 5:9; ద్వితి 29:10-13; నిర్గమ 19:5,6; రోమా 6:1,2; ప్రకటన 14:12; రోమా 10:3.**

**కంఠతవచనం: "నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్ద రెక్కల మీద మోసి నా యొద్దకు మిమ్మునెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి" (నిర్గమ 19:4).**

ఏడుగురు బిడ్డలలో ఒకడైన చిన్న బాలుడు ప్రమాదమునకు గురి కావడముతో ఆసుపత్రిలో చేర్పించారు. అతని గృహములో సరిపడా తినుటకు చాలా అరుదుగా ఉండేది. ఒక గ్లాసులో కొన్ని పాలు మాత్రమే ఆ బాలునికి దొరికేవి. ముందు పాలు త్రాగే పిల్లలు వెనుక వున్న వారి కోసం చాలా జాగ్రత్తగా ఉండవలసివచ్చేది. అయితే ఆ పిల్లవాడు ఇపుడు ఆసుపత్రిలో చాలా సుఖముగా ఉన్నాడు. అక్కడ పనిచేస్తున్న నర్సు ఒక గ్లాసు నిండా పాలు తెచ్చి బాలునికిచ్చింది. వెంటనే బాలుడు గ్లాసు నిండా ఉన్న పాలను చూచి, తన ఇంటి వద్దనున్న అలవాటు ప్రకారము, "నేను ఈ గ్లాసులోని పాలను ఎంత లోతు వరకు త్రాగవచ్చును?" అని ఎంతో ఆశతో ఆ నర్సును అడిగాడు. ఆ నర్సు కళ్ళల్లో ఆనందముతో పాటు, ఆమె గొంతుక మొద్దుబారిపోయి, "పూర్తిగా త్రాగు బిడ్డా, పూర్తిగా త్రాగు" అని చెప్పింది. – హెచ్ ఎమ్ ఎస్ రిచ్చర్డ్సు "ఉచితమైన కృప" వాయిస్ ఆఫ్ ప్రోఫసీ వార్తలు, జూన్ 1950, పుట 4.

ఈ చిన్న బాలుని వలె మరియు నేటి మన పరిస్థితులవలె, పురాతని ఇశ్రాయేలుకు రక్షణ బావుల నుండి లోతుగా త్రాగ గలిగే ఆధిఖ్యత దేవుడు వారికి యిచ్చెను. వందలాది సంవత్సరాలు బానిసలుగా నలుగగొట్టబడిన ఇశ్రాయేలుకు లభించిన విడుదలకు అద్భుతమైన దేవుని యొక్క కృప కారణమైంది. ఆవిధముగానే దేవుని యొక్క కృప మన సొంత పాపముల నుండి విముక్తి పొందుటకు తోడ్పడుచున్నది.

### ఈ వారం పాఠంలోని ముఖ్యాంశములు :

ఇశ్రాయేలుతో దేవునికున్న బాంధవ్యమును వివరించుటకు ఏ అలంకారపూరితమైన చిత్రమును ఆయన ఉపయోగించెను? నిర్గమము మరియు సీనాయి యొద్ద చోటు చేసుకొనిన వృత్తాంతములు వ్యక్తిగత రక్షణకు ఏవిధముగా సమాంతరముగా ఉన్నవి? సీనాయిని బంధనలో ధర్మశాస్త్రము (ఆజ్ఞల)కున్న పాత్ర ఏమిటి?

-మే 15 సబ్బాతు దినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **మే 9**

## పక్షిరాజు రెక్కల మీద

ఇశ్రాయేలు ఒక జనాంగముగ కొన్ని వందల సంవత్సరాలపాటు ఐగుప్తు విగ్రహారాధన అనుభవములో నిమగ్నమైపోవుట వలన దేవుని గూర్చినవారి జ్ఞానము, ఆయన చిత్తము మరియు ఆయన మంచితనము విషయములో అస్పష్టత ఏర్పడినది అనుటలో అనుమానము లేదు.

అటువంటి వారిని దేవుడు ఏవిధముగా తిరిగి ఆయన చెంతకు త్రిప్పుకోగలిగాడు? ముందుగా ఐగుప్తులో వారిని తన శక్తివంతమైన విమోచన కార్యముల ద్వారా ఇశ్రాయేలు యెడల ఆయనకున్న ప్రేమ యొక్క యదార్థతను రుజువు చేసాడు. అంతకు పూర్వము ఆయన వారితో చేసుకున్న నిబంధన ఆలోచనలకు ప్రేమపూర్వకముగా వారు స్పందించే విధముగా తన ప్రేమను ముందుగా వారికి కనుపర్చాడు. తరువాత సీనాయి వద్ద దేవుడు మొదటిసారిగా ఇశ్రాయేలు జనాంగము పక్షము తాను నెరవేర్చిన కృపతో కూడిన కార్యముల విషయమై గుర్తు చేసాడు.

**ఐగుప్తు నుండి సీనాయి యొద్దకు దేవుడు ఇశ్రాయేలును ఏ రీతిగా నడిపించాడో వివరించుటకు ఏ రెండు ఉదాహరణలు ఉపయోగపడును?**

నిర్గమ 19:4; ద్వితియో 32:10-12 ................................................

...........................................................................................

ద్వితియో 1:29-31; హోషేయ 11:1 ................................................

...........................................................................................

**తన ప్రజల యెడల దేవునికి ఉన్న వైఖరిని ఈ రెండు ఉదాహరణలు (ఇశ్రాయేలుకు మనకు) బోధించే విషయము ఏమిటి?**

-----------------------------------------------

-----------------------------------------------

మన దేవునికి మన నిస్సహాయ స్థితిని గూర్చి బాగుగా తెలుసునని ఈ ఉదాహరణలు సూచించుచున్నవి. కీర్తన 103; 13, 14 చదువుడి. ఒక పక్షిరాజు మరియు ఒక తండ్రి ఉదాహరణల ద్వారా మన సంరక్షణ విషయమై దేవునికి ఉన్న చింతను గూర్చి మనము అర్థము చేసుకొనవచ్చును. మనలను తన ప్రేమ ద్వారా పరిపూర్ణమైన అనుభవ జ్ఞానములోనికి నడిపించాలనే కోరిక ఆయనలో ఉన్నది.

“పక్షిరాజు తన పిల్లల యెడల చూపించే దీక్ష చాలా గొప్పది. అది పర్వత శిఖరంపై జీవిస్తుంది. తన పిల్లలు ఎగరడానికి నేర్పించే విషయములో అది వాటిని తన వీపు మీద వేసుకొని ఎత్తైన ప్రాంతమునకు ఎగురుకుంటూ వెళ్ళి అక్కడ నుండి క్రింద ఉన్న సమతల ప్రాంతముపై వాటిని జార విడుస్తుంది. ఒకవేళ పిల్ల బలహీనముగా ఉండి ఎగురుటకు కలవరపడుచున్న యెడల తండ్రి పక్షి వేగముగా దానివైపు దూసుకొని వచ్చి తన వీపు మీద వేసుకొని ఎగిరిపోతుంది. దానిని క్రింద మాత్రము పడనివ్వదు. ‘‘ఆవిధముగానే నేను మిమ్మును ఐగుప్తు నుండి తోడ్కొని వచ్చాను’’ అని దైవ స్వరము సీనాయి యొద్ద ఇశ్రాయేలుకు వినిపించెను”.

– జార్జి ఎ ఎఫ్ నైట్, థియోలాజీ ఆఫ్ నేరేషన్ (గాండ్ రాపిడ్స్, ఎమ్ ఐ విల్యంబి ఎడుమన్సు పబ్లిషింగ్ కంపెని, 1976) పుట 128.

**మన యెడల దేవునికున్న నిస్వార్థమైన ఆసక్తి విషయమై మీ వ్యక్తిగత అనుభవము ఏమిటి? ఏ ఉదాహరణలను మీరు ఇవ్వగలరు?**

సోమవారం మే 10

## రక్షణ యొక్క నమూనా

**కాబట్టి నీవు ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పుము – నేనే యెహోవాను. నేను ఐగుప్తీయులు మోయించు బరువుల క్రింద నుండి మిమ్మును వెలుపలికి రప్పించి, వారి దాసత్వములో నుండి మిమ్మును విడిపించి నా బాహువు చాపి గొప్ప తీర్పులు తీర్చి మిమ్మును విడిపించి మిమ్మును నాకు ప్రజలుగా చేర్చుకొని మీకు దేవుడనైయుందును, అప్పుడు ఐగుప్తీయుల బరువు క్రింద నుండి మిమ్మును వెలుపలికి రప్పించిన మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందురు” – (నిర్గమ 6:6,7)**

**పై వాక్యాలను మరొకసారి చదవండి. “నిబంధన బాంధవ్యము విషయములో మానవజాతి యెడల దేవుడు నిర్వహించే పాత్రను గూర్చి ఈ వాక్యములు ఏమి బోధిస్తున్నాయి? (నేను అనే పదము ఎన్నిసార్లు వాడబడెనో గమనించండి).**

---------------------------------------------

---------------------------------------------

ఐగుప్తు దాస్యము నుండి ఇశ్రాయేలు యొక్క విడుదల మరియు జలప్రళయము నుండి నోవహు మరియు అతని కుటుంబము యొక్క విడుదల, ఈ రెండు అంశాలు రక్షణకు సంబంధించిన రెండు ప్రధానమైన విషయాలను గూర్చి మోషే వ్రాసాడు. రక్షణ విజ్ఞానమును గూర్చి ఈ రెండు సంఘటనలు వివరించుచున్నవి. అయితే ఈ రెండింటిలో ముఖ్యముగా “నిర్గమము” ఒక మౌలిక నమూనాగా నిలిచియున్నది.

దేవుడు ఇశ్రాయేలుతో మాట్లాడమని మోషేతో చెప్పినప్పుడు “నేను మిమ్మును విమోచించెదను” అని చెప్పుచూ “నేను నీకు బంధువు–విమోచకుని పాత్ర”ను నెరవేర్చెదను అని చెప్పెను.

నిర్గమ 6:6లోని “విడిపించెను” అనే మాట కుటుంబ సభ్యులలో ఒకని ఆస్తిని అదే కుటుంబములోని వేరొక బంధువు అతని పక్షమున విడిపించుట అనే పద్ధతిని సూచిస్తూ ముఖ్యముగా ఒకనికి చెల్లించవలసినపుడు, అతని సమీపబంధువు వాడిని విడిపించుటకు ఆ బాకీ తీర్చవచ్చును. అటువంటి సంప్రదాయములో ఇపుడు దేవుడు ఇశ్రాయేలు యొక్క బంధువుగా “బంధువు విమోచకుడు ధర్మమును నెరవేర్చుదును అని చెప్పుచున్నాడు” – బెర్నార్డు ఎల్ రామ్, దేవుని మార్గము గ్లెండేల్ సి. ఎ రీగల్ బుక్స్ డివిజన్, బిఎల్ పబ్లికేషన్సు 1974) పుట 50.

**“దేవుడు తన ప్రజలను బానిసత్వము నుండి విడుదల చేయుటకు బంధ విమోచన చెల్లించెను” అనే భావమును నీవెట్లు అర్థము చేసుకుంటావు. చెల్లించవలసిన విలువ ధర ఎంత? అది మన విలువను గూర్చి ఏమి చెప్పుచున్నది? (మార్కు 10:45; 1తిమో.2:6; మరియు ప్రకటన 5:9 చదువుడి)**

---------------------------------------------

---------------------------------------------

నిర్గమ 3:8లో దేవుడు ఇశ్రాయేలును కాపాడుటకు “దిగివచ్చియున్నాను” అని చెప్పుచున్నాడు. ఇది సర్వ సాధారణముగా హీబ్రూ భాషలో వాడే క్రియాపదము దేవుడు పరలోకములో ఉన్నాడు. మనము ఈ భూమి మీద ఉన్నాము. ఆయన భూమి మీదకు “దిగివస్తేనే గాని” మనలను విమోచించలేడు. ఈ భావమును వాస్తవముగా అర్థము చేసుకొనుటకు యేసువైపు చూచినచో ఆయన మన మధ్యకు దిగివచ్చి, జీవించి, శ్రమలను ఎదుర్కొని మరణించి మనకొరకు తిరిగిలేచుట ద్వారా విమోచింపబడుచున్నాము. ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను” (యోహా 1:14) “మనలను రక్షించుట కొరకు దేవుడు దిగివచ్చెను” అని ఈ విధముగా చెప్పియున్నాడు.

**మంగళవారం** **మే 11**

## సీనాయి నిబంధన

నిర్గమ కాండము చదవురలను మూడు ప్రధానమైన సంఘటనల వైపు వారి గమనమును త్రిప్పుచున్నది. మూడు పర్వతముల వలె నిర్గమము, నిబంధన చేసుకొనుట మరియు గుడారపు ఆలయమును లేక మందిరమును నిర్మించుట అనునవి ప్రధాన

ఘట్టములైయున్నవి. నిర్గమ 19-24 వరకు వ్రాయబడియున్న నిబంధన అంశము ఆ మూడు పర్వతములలో ఎవరెస్టు పర్వతమువంటిది. నిర్గమ 19-24 వరకు సంక్షిప్తముగా చూచిన యెడల నిబంధన బాంధవ్యములో ఉన్న సంఘటనల యొక్క వరుస క్రమమును చూడవచ్చును.

ఇక్కడ పొందుపర్చిన అన్ని వాక్యాలను చదువుటకు మీకు సమయము లేకపోయిన యెడల కనీసము అందులో చోటు చేసుకొనిన సంఘటనల వరుస క్రమముపై మీ దృష్టిని పెట్టండి.

1. యెహోవా దేవుడు ఇశ్రాయేలును విడుదల చేసిన తరువాత వారు సీనాయి యొద్దకు చేరుకొని అక్కడ బస చేసియున్నారు (నిర్గమ 19:1,2).

2. ఇశ్రాయేలుతో ఒక నిబంధన చేసుకొనబోవుచున్నట్లు దేవుని యొక్క ప్రతిపాదన (నిర్గమ 19:3-6).

3. నిబంధనను అంగీకరిస్తున్నట్లు ఇశ్రాయేలు యొక్క ప్రతిస్పందన (నిర్గమ 19:7,8).

4. నియమము ప్రకారము నిబంధనలు స్వీకరించుటకు సిద్దపాటు (నిర్గమ 19:9-25).

5. పది ఆజ్ఞలు ప్రకటించబడెను (నిర్గమ 20:1-17).

6. నిబంధనకు మధ్యవర్తిగా మోషే (నిర్గమ 20:18-21)

7. నిబంధనలోని సూత్రములు బయలుపర్చబడెను (నిర్గమ 20; 22-23:22)

8. నిబంధన ఆమోదింపబడెను (నిర్గమ 24:1-18).

రక్షణ ప్రణాళికలో నిబంధన ఒక ప్రధానమైన పాత్రను పోషించుచున్నది. గుడారపు సేవను గూర్చి పరిపూర్ణముగా వివరించుట ద్వారా అంతకుపూర్వము కన్నా ఈసారి దేవుడు తనను తాను పూర్తిగా ఈ నాల్గవ నిబంధన ద్వారా బహిరంగ పర్చుకున్నాడు. అంతకు ముందు దేవుడు ఆదాము, నోవహు మరియు అబ్రహాముతో నిబంధన చేసుకున్నాడు. గుడారపు సేవలోని వివిధ అంశముల ద్వారా దేవుడు రక్షణ ప్రణాళికను వివరించెను. ఆ విషయాలనే ఇశ్రాయేలు లోకానికి ప్రకటించవలసియున్నది.

ఐగుప్తు దాస్యము నుండి ఇశ్రాయేలును దేవుడు విడిపించినను ఆ విడుదల కేవలం భౌతికమైనది మాత్రమే కాక ఇంకా గొప్ప భారముతో కూడిన అంశములున్నట్లు వారు అర్థము చేసుకోవాలని దేవుడు కోరుచున్నాడు. అన్నిటికన్నా భారమైన పాపపు దాస్యము నుండి మెస్సీయా చేసిన బలియాగము ద్వారా విమోచన లభిస్తుందని గుడారపు సేవ యొక్క మాదిరి ద్వారా దృష్టాంతముగా బోధించడమైనది. కాబట్టి నిబంధన అనగా పతనమైన

మానవ జాతికి దేవుడు అనుగ్రహించు రక్షణను అది వివరిస్తుందని గుర్తించాలి. అదే ఏదెనులోను, సీనాయి యొద్ద చేసుకోబడిన నిబంధనయైయున్నది.

**దేవునికిని మరియు ఇశ్రాయేలు జనాంగమునకును మధ్య ఒక నిబంధన ఎందుకవసరమైంది? ద్వితియో 29:10-13 చూడుడి. నిబంధనలో ప్రత్యక్షపర్చబడుట అనే విషయాన్ని మరొకసారి గమనించుడి.**

బుధవారం మే 12

## దేవుడు మరియు ఇశ్రాయేలు

కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధననుసరించి నడిచిన యెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదే గదా. మీరు నాకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము. నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇదే" (నిర్గమ 19:5,6).

ఈ వాక్యాలలో దేవుడు ఇశ్రాయేలు జనాంగమునకు తన నిబంధనను గూర్చి ప్రతిపాదన చేస్తున్నారు. దేవుడు వారిని పిలిచినను ఆ పిలుపు వారిని బలవంతము పెట్టేదిగా కాకుండా వారి నిర్ణయానికే విడిచి పెట్టి వేయబడిన విధానమును అందులో చూస్తున్నాము. దేవుడిచ్చిన పిలుపునకు వారు సహకరించవలసియున్నారు. చివరికి ఐగుప్తు నుండి వారు విడుదల పొందినపుడు కూడా వారి సహకారము అందులో ఇమిడియున్నది. దేవుడు చెప్పినట్లు వారు చేసియుండని యెడల (ద్వారబంధములపై రక్తమును ప్రోక్షించి యుండని యెడల) వారు విడుదల పొందియుండెడివారు కాదు.

"మీకు ఆ విషయము నచ్చినా లేక నచ్చకపోయినా మీరు నాకు స్వకీయ సంపాద్యమగుదురు. మరియు యాజకరూపమైన రాజ్యమగుదురని" ఆయన చెప్పలేదు. నిబంధన అనునది ఆ విధముగా ఏకపక్షముగా పని చేయదు మరియు ఆ వాక్యము కూడా ఆ విధముగా చెప్పుట లేదు.

**నిర్గమ 19:5,6 మరొకసారి చదవండి. "విశ్వాసము ద్వారా రక్షణ పొందుదురు" అనే విషయములో దేవుడు ఏమి చెప్పుచున్నాడో మీరు ఏవిధముగా అర్థము చేసుకుంటారు? దేవునికి విధేయత చూపుట అంటే కృప ద్వారా రక్షింపబడుదురు" అనే భావమును అది నిరర్థకము చేస్తుందా? ఈ విషయమును అర్థము చేసుకొనుటకు ఈ క్రింది వాక్యాలు ఏవిధముగా మీకు సహాయపడతాయి? (రోమా 8:19-24; రోమా 6:1,2; 7:7; ప్రకటన 14:12.**

---------------------------------------------

---------------------------------------------

"మన విధేయత ద్వారా మన రక్షణను సంపాదించుకొనలేము. రక్షణ దేవుని వలన లభించే ఉచిత బహుమానము. దానిని మనము విశ్వాసముతో అందుకొనవలసియున్నాము. అయితే విధేయత విశ్వాసము యొక్క ఫలమైయున్నది" –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుట 61.

ఇశ్రాయేలు దేశానికి దేవుడు ఏమి చేయగోరుచున్నాడో ఆలోచించండి. ఆయన ఒక అద్భుత రీతిలో ఇశ్రాయేలును ఐగుప్తు దాస్యము నుండి విడిపించుటయే గాక. వారిని తన స్వకీయ సంపాద్యముగాను మరియు యాజక జనాంగముగాను చేయాలని కోరుకొనియున్నాడు. ఆయన అనుగ్రహించు రక్షణను ఆధారము చేసుకొని వారిని ఆధ్యాత్మికముగాను, జ్ఞానవంతులుగాను, నీతి విషయములోను ఉన్నతమైన వారిని గాను మరియు లోకమంతటికి సువార్తను ప్రకటించే వారినిగాను తీర్పు దిద్దుటకు ఆయన సంకల్పించెను. అయితే వారి పక్షమున దేవునికి విధేయత చూపించవలసియున్నారు.

**దేవునితో మనకున్న వ్యక్తిగత అనుభవము నేడు మనము చదువుకొనిన ఈ సూత్రమును అమలు చేయుటకు ఏవిధముగా సహాయపడుతుంది?**

**గురువారం** **మే 13**

**వాగ్దానములు చేసిరి (నిర్గమ 19:8)**

మొదటి చూపులోనే అంతా సవ్యముగా జరిగిపోతున్నట్లు కనిపిస్తుంది. దేవుడు తన ప్రజలను విమోచించాడు. నిబంధన వాగ్దానములు వారికియిచ్చెను. వీటన్నింటిని వారు అంగీకరించారు. దేవుడు వారిని ఏమి చేయమని చెప్పెనో వాటన్నింటిని చేయుటకు అంగీకరించారు. వారు చేసుకొన్న ఒప్పందము "పరలోకములో జరిగినది" అవునుకదా?

ఈ క్రింది వాక్యాలను చదువుడి. నిబంధనకు ఇశ్రాయేలీయులు ఏవిధముగా స్పందించారో చూడగలరా?

రోమా 9:31,32 ..........................................................................

..........................................................................................

రోమా 10:3 ..............................................................................

..........................................................................................

హెబ్రీ 4:1,2 ............................................................................

..........................................................................................

దేవుడు మనలను ఏమి చేయమని కోరాడో దానిని చేయుటకు దేవునితో మనకు ఏర్పడిన విశ్వాసము, బాంధవ్యముతో కూడినదైయుండాలి. మనము ఏ క్రియలు చేస్తామో

వాటికి ఆధారమును విశ్వాసమే అందిస్తుంది. ఎంతమంచి ఆలోచనలతో ఆ క్రియలను ఆరంభించినా వాటంతట అవి దేవుడు మనలను అంగీకరించే విధముగా చేయలేవు.

అయితే క్రియలను గూర్చి బైబిలు పదేపదే చెప్పుచున్నను దేవుని దృష్టిలో మనము అంగీకరించబడేటట్లు అవి ఎందువలన మనకు సహాయపడలేవు? (యెషయా 53:6; 64:6; రోమా 3:23 చూడుడి).

హెబ్రీ ప్రజలు చూపించే విధేయత, వారి రక్షణకు కారణమవుతుందని నమ్మారు.కాని వారు రక్షింపబడినారు కాబట్టి విధేయత చూపించగలుగుతున్నారు అని అనుకోలేదు. వారు ధర్మశాస్త్రమునకు చూపిన విధేయత ద్వారా నీతిమంతులవ్వాలని ఆశించారు. విశ్వాసము ద్వారా దేవుడు వారిని నీతిమంతులుగా ఎంచును అని వారు నమ్మలేదు. సీనాయి నిబంధన ధర్మశాస్త్రమునకు సంబంధించిన చాలా ఉపదేశములతో వచ్చినను, దానికన్నా ముందు చేసిన నిబంధనల రీతిలోనే ఇది కూడా ఒక కృపా నిబంధనగానే రూపొందించబడినది. ఉచితముగా అనుగ్రహించబడే ఈ కృప విధేయతకు సంబంధించిన సమస్యలేదు గాని, ఎటువంటి విధేయతను వారు కలిగియున్నారనునదే వారి సమస్య అని ఆ ప్రజల యొక్క చరిత్ర చూపిస్తున్నది.

**రోమా 10:3 జాగ్రత్తగా చదువుడి. ఇక్కడ పౌలు చెప్పుచున్న విషయమేమిటి? స్వనీతిని సంపాదించుకోవాలని ప్రయాసపడే వారికి ఏమి సంభవిస్తుంది? ఆ ప్రయత్నం వారిని చివరికి అవినీతిపరులుగాను తిరుగుబాటు చేసే వారు గాను ఎందుకు చేస్తుంది? అదే ప్రమాదములో ఉన్నామా? ఒకసారి మన జీవితాలను ఎందుకు పరిశీలించుకోవాలి?**

## శుక్రవారం — మే 14

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ 'పితరులు మరియు ప్రవక్తలు' నుండి నిర్గమము పుటలు 281–290; 'ఎఱ్ఱ సముద్రము నుండి సీనాయికి' పుటలు 291–302 'ఇశ్రాయేలుకు ధర్మశాస్త్రము యివ్వబడెను' పుటలు 303–314 చదువుడి.

బానిసత్వ జీవితమునకు అలవాటు పడిపోయిన యెడల చట్టపరమైన మతమును సృష్టించుకొని తమ సొంత శక్తితో ధర్మశాస్త్రమును గైకొనుటకు శ్రమపడుతూ ఉంటారు. అయితే అబ్రహాముతో చేసిన నిబంధన ప్రకారము యేసుక్రీస్తునందున్న విశ్వాసము ద్వారా కృపానిబంధనలో పాలివారగుదురు. అబ్రాహాముకు బోధించబడిన సువార్త ద్వారా అతడు నిరీక్షణ పొందియున్నాడు. అదే సువార్త నేడు మనకును బోధించబడుచున్నది. ఆ సువార్తే మన నిరీక్షణకు కారణమైనది. విశ్వాసమునకు కర్తయు దానిని

కొనసాగించువాడునైన యేసు వైపు అబ్రాహాము చూచెను" ఎలెన్ జి వైట్, వ్యాఖ్యానము, ఎస్‌డిఏ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 6, పుట 1077.

"ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసత్వము క్రింద జీవించినప్పుడు చాలా వరకు దేవుని యొక్క ధర్మశాస్త్రమును గూర్చిన జ్ఞానమును కోల్పోయి, అన్యమత ఆచారములను, పద్ధతులను వారి మతాచారములతో కలిపి వేసిరి. దేవుడు వారిని సీనాయికి రప్పించుకొని తన సొంత స్వరముతో ఆయన ధర్మశాస్త్రమును ప్రకటించెను" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 334.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఇశ్రాయేలు యొక్క భౌతికమైన మరియు ఆధ్యాత్మికమైన స్వాతంత్ర్యములను కొనసాగించుటకు నిబంధన బాంధవ్యమును ఏ రీతులలో రూపొందించబడెను? (లేవీ 26:3–13తో ద్వితియో 28:1–15ను పోల్చి చూడుడి)
2. నిర్గమ 19:5,6ను మరొకసారి చదవండి. "సమస్త భూమి నాదే గదా" అని ఎందుకు ఈ మాటలను దేవుడు చెప్పెను? సబ్బాతుదినమును గూర్చిన మన అవగాహన ఇక్కడ ఏవిధముగా సరిపోతుంది?
3. దేవుని కృపను బట్టి మన పాపములు క్షమింపబడునని అర్థము చేసుకున్నాము. విధేయత మరియు విశ్వాసజీవితమును జీవించుటకు ఆయన కృప ఏవిధముగా మనలను సమర్ధవంతులముగా చేస్తుంది?

## పాఠము యొక్క సారాంశము

దేవుడు ఇశ్రాయేలుతో సీనాయి యొద్ద చేసిన నిబంధన కృపా నిబంధనై యున్నది. అసాధారణమైన రీతులలో ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విమోచించుట ద్వారా వారి యెడల తన అపారమైన కృప కలిగిన ప్రేమను మరియు సంరక్షణను రుజువుగా చూపించాడు. అటు తరువాత ఆయన వారితో ఒక నిబంధనలో పాల్గొనుమని ఆహ్వానించి వారి యొక్క స్వాతంత్ర్యమును కాపాడెను. దానికి ఇశ్రాయేలు అనుకూలముగానే స్పందించినను నిజమైన ప్రేమ ద్వారా వారి యొక్క విధేయతను చూపించుట ఎట్లో అర్ధము చేసుకొనలేకపోయారు. కృప ద్వారా రక్షణను పొందుటకు బదులు వారు క్రియల ద్వారా రక్షణ పొందుటకు అలవాటుపడి నిబంధన యొక్క నిజమైన స్వభావమును ప్రదర్శించలేకపోయారు. అందులో వారు అపజయము పొందారు. మనము ఇశ్రాయేలు యొక్క అపజయములను అనుసరించనవసరములేదు.

❖❖❖